ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 15 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 27 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# యువత రాజకీయాల్లోకి రావాలి

## అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది



**విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం**
**భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్**
**రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం తదితరులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం):** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని ..మిగతా 2లో



## నేడు వరంగల్‌లో బీఆర్ఎస్

# వజ్రోత్సవ వేడుక


**భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు**
**25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా**
**కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి**
**కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం):** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷-కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్‌ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ..మిగతా 2లో

## భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

# కీలక ప్రసంగం

**తెలంగాణ ప్రగతిపై సమగ్ర నివేదన**
**రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, పంటల బీమా అమలు**
**యువతకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు**
**మహిళా సాధికారతకు ప్రాధాన్యం, కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం**
**విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత**
**తెలంగాణ ప్రగతిపై సీఎం రేవంత్ ప్రసంగం**



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం):** భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వానికి రైతులు, మహిళలు, యువత అత్యంత ముఖ్యమైన భాగస్వాములని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్యమని, 'తెలంగాణ రైజింగ్' పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.

**రైతులు, యువతకు అండగా..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ ..మిగతా 2లో

# కర్రిగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

## 38 మంది మావోయిస్టులు మృతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (ప్రభాత ఉదయం):** చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో కర్రిగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ముమ్మరంగా కొనసాగుతోంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగూడెం కర్రిగుట్టలు మావోయిస్ట్ మోస్ట్ వాంటెడ్ నేతలతో పాటు మావోయిస్టు సాయుధ విభాగమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వేయ్యి మందికిపైగా సభ్యులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం భద్రతా దళాలకు అందింది. దీంతో అలర్ట్ అయిన వారు గత వారం రోజులుగా కర్రిగుట్ట ను టార్గెట్‌గా చేసుకుని దాదాపు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్ , ఎస్టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా హెలికాప్టర్లు, ..మిగతా 2లో

## సీతారామ ప్రాజెక్టుకు

# కేంద్రం అనుమతి

**తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం):** సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ ..మిగతా 4లో



## కేసీఆర్ ఎనిమిదో వింత మాటలు

# నిజమయ్యాయి

**కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే?**
**మూడేళ్లలోనే కట్టారు..**
**మూడేళ్లలోనే కూలిపోయింది: కోమటిరెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం):** ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని ..మిగతా 4లో

# భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

మొదటి పేజీ తరువాయి...

చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.

**మహిళా సాధికారతే లక్ష్యం**

తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.

**విద్య, వైద్యం, మౌలిక వసతులపై దృష్టి**

విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని సీఎం స్పష్టం చేశారు. రూ.10 లక్షల వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని, సీఎం సహాయ నిధి ద్వారా ఏడాదిలో రూ.1,000 కోట్లు ఆరోగ్య సంరక్షణకు అందించామని తెలిపారు. కాలుష్య కాసారంగా మారిన 55 కిలోమీటర్ల మూసీ నదికి పునరుజ్జీవం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇది నగరానికే ప్రధాన ఆకర్షణగా మారుతుందని, వేల ఉద్యోగాలు సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ సహా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు.




**సామాజిక న్యాయం, పారదర్శక పాలన**

దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు. పారదర్శక పాలన కోసం ప్రతి వారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, దావోస్, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా ప్రైవేట్ రంగంలో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి గాథను, తమ దార్శనికతను, విజయాలను ప్రపంచానికి తెలియజేయాలని, 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ బస్తీలో శనివారం సాయంత్రం జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిని నిరసిస్తు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీత, నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి ఎం.రామేశ్వర్ రావు, వనం నర్సింహ్మా, శెట్టిగారి నరేందర్, మహేందర్, జయపాల్ రెడ్డి, సిరిపాల్ రెడ్డి , ఎం. కొమురయ్య, ఎస్.వెం కటేశ్, ఎన్.మల్లారెడ్డి లు పాల్గొన్నారు.
- బుద్వేల్, ప్రభాత ఉదయం




## బంగారు పతకాలు సాదించిన విద్యార్థులు

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో నిర్వహిస్తున్న అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ డిగ్రీ కోర్సులో అలానా రఫీ, ఉమంగ్ కుమార్ శ్యామ్, సమితి పది, వినయ్కుమార్, సీరమ్ సుప్రీయ, మోనిష్ గౌడ టీపీ లు బంగారు పతకాలు సాదించారు.



జమ్ముకాశ్మీర్ పాహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తు, దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలుగాలని శనివారం సాయంత్రం బుద్వేల్ బాబు జగ్జీవన్ రాం విగ్రహం ఆవరణలో అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోరని ప్రసాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రధర్శన నిర్వహిం చారు.
- బుద్వేల్, ప్రభాత ఉదయం



ఐఐఆర్ ఆర్ పరిపాలన కార్యాలయం

## నేడు, రేపు రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్‌ఆర్‌లో వరిపై గోల్డెన్ జుబ్లీ సదస్సులు

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ఆధ్వర్యంలో ఈ నెల 27.28 తేదీలలో వరి పై ఆల్ ఇండియా కో ఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్టు యొక్క డైమండ్ జూబ్లీ వార్షిక రైస్ రీసెర్చ్ గ్రూప్ మీటింగ్స్ ను నిర్వహిస్తుంది. ఈ వర్క్ షాప్ ను ఆదివారం ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ ప్రారంభిస్తారని ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తెలిపారు. ఈ సమావేశాలలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్స్) డాక్టర్ డి.కే యాదవ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య. ఆచార్య ఎనీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్ శారదా జయలక్ష్మీ దేవి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎ.కె సింగ్, డాక్టర్ ఎస్ కె ప్రధాన్, అజయ్ భలోటియా లు పాల్గొంటారన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి




మొదటి పేజీ తరువాయి...

రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

### నేడు వరంగల్‌లో బీఆర్ఎస్

# వజ్రోత్సవ వేడుక

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు–కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు–, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు– చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–



ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ–ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.



కలియుగ దైవంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామీ వారిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో ఆయన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోగా, వేద పండితులు ఆయనకు వేదాశీర్వాదాలు ఇచ్చారు.
- బుద్వేల్, ప్రభాత ఉదయం

### కర్రిగుట్టల్లో

## భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి...

అత్యాధునిక టెక్నాలజీ కలిగిన డ్రోన్లతో అడవిలో అణువణువు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ జరిగిన ఎదురుకాల్పుల్లో సుమారు 38 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. కానీ, మావోయిస్టుల మృతిపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

**మావోయిస్టుల కీలక లేఖ..**

కర్రిగుట్టల్లో కూంబింగ్ కొనసాగుతోన్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టులు ఇంచార్జ్ పేరిట సంచలన లేఖ విడుదలైంది. ఆ లేఖలో 'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలకు కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చలతో సమస్య పరిష్కారం అవుతోందని తాము భావిస్తున్నామని అన్నారు. శాంతి చర్చల విషయంలో తమ పార్టీ కేంద్ర కమిటీ ఇప్పటికే లేఖలు విడుదల చేసిందని గుర్తు చేశారు. కానీ, కేంద్రం మావోయిస్టులపై యుద్ధం ప్రకటించి తుదముట్టించేందుకు పూనుకుందని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ –తెలంగాణ సరిహద్దులో కూంబింగ్‌తో పాటు 'ఆపరేషన్ కగార్'ను నెల రోజుల పాటు వాయిదా వేయాలని ఆ లేఖలో ప్రస్తావించారు.

### బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా
# వాడవాడల జెండా ఆవిష్కరణలు


శివరాంపల్లి లో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్


జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్




ఉప్పర్‌పల్లిలో జెండా ఎగురవేస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మా రెడ్డి


జెండా ఆవిష్కరణ అనంతరం బస్తీ లలో పర్యటిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్

బుద్వేల్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాదించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో తెలం గాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాదించిందని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ అన్నారు. బీఆర్ ఎస్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం రాజేంద్రనగర్ డివిజన్ లోని ప్రతి బస్తీలో ఆమె స్థానిక నాయకులతో కలసి బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. తెలంగాణకు దశ దిశ చూపేది బీఆర్ఎస్ పార్టీ అదినేత కేసీఆర్ అని గుర్తు చేశారు. ఆదివారం వరంగల్ లోని ఎల్కతుర్తి లో జరుగనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్కిరాజు సుబ్బారావు, వి.నవీన్, కె. బాబు, కె. గౌతమ్, సుజాత, మంజుల, సుమలత, సుల్తాన, తదితరులు పాల్గొన్నారు.

**మైలార్దేవుపల్లి డివిజన్ లో.....**

బీఆర్ఎస్ పార్టీ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మైలార్దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో ఆయన పార్టీ నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, డి.రమేశ్ మ దిరాజ్, ఎస్.అశోక్ లతో కలసి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అనేక హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ఇస్తుందే తప్ప వాటిని నెరవేర్చడం లేదన్నారు. రోజు కరెంటు కోతలు, మంచినీటి సమస్యలు, రోడ్లపైన పారుతున్న డ్రైనేజీ నీరు లాంటి సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్న పట్టించుకునే వారే కరువైనారన్నారు. వరంగల్ సభను విజయవంతం చేయడానికి ప్రజలు కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భగవాన్దాస్, మైసిరెడ్డి, అరుణ్ ముదిరాజ్, భాస్కర్, చిరంజీవి, సోమ సందీప్, రత్నం, బుదేవి, సరిత, రామక్రిష్ణ, నాజీం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ డివిజన్ లో....**

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ రజతోత్సవాలను పురస్కరించుకుని ప్రతి బస్తీలో బీఆర్ఎస్ జెండాలను ఎగురవేయడం జరిగిందన్నారు. ఆదివారం వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు డి.ఉమారెడ్డి, పి.జీవన్ దాస్ , అకీరా నందన, పచ్చ శ్రీనివాసులు, సంపత్ రెడ్డి , సందీప్ గౌడ్, చంద్రకళ, నవదీప్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి
**డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు భాస్కర్**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం) ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి భాస్కర్ కోరారు. శనివారం మార్కండేయ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ...ఈ నెల 27న ఉ దయం పార్టీ జెండాలు ఎగురవేసి వరంగల్ బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.సభ కు ఊరూ.. వాడా తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిందేనని గుర్తు చేశారు.


పట్టుబడ్డ నిందితులు



స్వాదీనం చేసుకున్న బంగారం, వెండి,

# దోపిడి దొంగల అరెస్ట్



నేరానికి ఉపయోగించిన కారు

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) ఈ నెల 21న ఉ దయం 9 గంటలకు బండ్లగూడ సన్ సిటీ లో నివాసం ఉండే సాఫ్ట్వేర్ ఇంజనీరు మహ్మద్ షాకీర్ అలీ ఇంట్లోకి ప్రవేశించి దోపిడికి పాల్పడిన కేసులో ఆరుగురు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి నాలుగు తులాల బంగారం, 20 కిలోల వెండి, రెండు సెల్ ఫోన్ లతో పాటు నేర సమయంలో ఉపయోగించిన తెల్లని స్విఫ్ట్ డీజైర్ కారు. రెండు పదునైన కత్తులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ శనివారం వెల్లడించారు. మైలార్దేవుపల్లి కి చెందిన డ్రైవర్ జిబ్రాన్ బిన్ జాబేర్, కార్వాన్ లో ఫర్నిచర్ పని చేసే మహ్మద్ అబీల్, హుమాయున్నగర్ లో కార్పెంటర్ పని చేసే మహ్మద్ ఫసీయుద్దీన్, వట్టెపల్లి కి చెందిన డ్రైవర్ సోహిల్ షా ఖాన్. సైఫీ కాలనీకి చెందిన డ్రైవర్ మహ్మద్ అబ్దుల్ రబ్ జావీద్, కాలాపత్తర్ కు చెందిన చెఫ్ మహ్మద్ షబ్బీర్ లు ఒక ముఠా గా ఏర్పడి ఈ నెల 21న టీజీ07 టీ1457 నెంబర్ స్విఫ్ట్ డీజైర్ కారులో బండ్లగూడ సన్ సిటీ లో నివాసం ఉంటే మహ్మద్ షాకీర్ అలీ ఇం టికి నలుగురు వెళ్లారు. వారి ఇంటి తలుపులు తట్టగా, షాకీర్ ఆలీ భార్య వచ్చి తలుపులు తెరిచింది. వెంటనే వారు కత్తులను చూపి బెదిరించి బీరువా లో ఉన్న నాలుగు తులాల బంగారం, ఇరవై తులాల వెండి, రెండు సెల్ ఫోన్ లను తీసుకుని పారిపోయారు. మహ్మద్ షాకీర్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ పుటేజీ ల ఆధారంగా నిందితులను శనివారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంట్లో నగదు ఎక్కువ గా పెట్టుకోకూడదన్నారు. తమ ఇంటి వివరాలను ఇతరులకు చెప్పవద్దన్నారు. ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

### వ్యవసాయ రంగ పురోభివృద్ధికి బలమైన సంస్థలు,
# మానవ వనరులు అవసరం : డాక్టర్ ఆర్ఎస్ పరోడా
**నార్మ్ లో జరిగిన అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ ఐదవ స్నాతకోత్సవంలో 176 మందికి పట్టాల ప్రధానం**


పట్టాలు పొందిన సంతోషంలో విద్యార్థులు..



గోల్డ్ మెడల్‌లు పొందిన విద్యార్థులు



మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ ఎస్ పరోడా

బుద్వేల్, ఏప్రిల్26(ప్రభాత ఉదయం): వ్యవసాయ రంగ పురోభివృద్ధికి బలమైన సంస్థలు, నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత కీలకమని భారత వ్యవసాయ పరిశోధన మం డలి (ఐసీఏఆర్) పూర్వ డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ డాక్టర్ అర్ ఎస్ పరోడా అన్నారు. రాజేం ద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ మేనేజ్మెంట్ (నార్మ్) లో అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ 5వ స్నాతకోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, శాస్త్రవేత్తలనుద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ పట్టభద్రులు ఉద్యోగాల కోసమే కాకుండ స్వయం ఉపాధికి మార్గం చేసి వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణా భివృద్ధికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వర్టికల్ ప్రొడక్షన్ కు ప్రోత్సాహం ఇవ్వడం కీలకమన్నారు. య వత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండ అహార భద్రత, పోషణ, పర్యావరణ స్రిరత్వం పై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అలోచనలు స్థిరత్వం పై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆలోచనలు చేయాలని, స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకుని పనులు చేయాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీ లాల్ జాట్ మాట్లాడుతూ, యువత, మహిళలు, పేదలు, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. తద్వార వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాదించవచ్చున్నారు. నైపుణ్యాభివృద్ధిలో రాజేంద్రనగర్ లోని నార్మ్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రైతులను నేరుగా మార్కెట్లకు అనుసంధానించడం, వ్యాపార దృష్టితో రైతులను శక్తివంతం చేయడం అవసరమన్నారు. నార్మ్ ఇంచార్జి డైరెక్టర్, ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (విద్య) డాక్టర్ ఆర్సీ అగర్వాల్ మాట్లాడుతూ, నార్మ్ భారత వ్యవసాయ రం గానికి మార్గదర్శకులుగా నిలిచిందన్నారు. త్రీ జీ సూత్రం జ్ఞానం సంపాదించడం, వృత్తి పరమైన అభివృద్ధి సాదించడం. సమాజానికి తిరిగి ఇవ్వడమనే మార్గదర్శకాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. నార్మ్ పూర్వ విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా, మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2021, 2022, 2023 బ్యాచ్ లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. వివిధ బ్యాచ్ లకు చెందిన ఆరుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్ లు అందజేశారు. కార్యక్రమంలో గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాఫ్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎస్.కే రాజవేలు, వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్. డాక్టర్ తవ్వ శ్రీనివాస్, డాక్టర్ శివరామనే. డాక్టర్ సం జీవ్ కుమార్, డాక్టర్ ఫిరోజ్ ఎస్.ఎం. డాక్టర్ గణేశ్ కుమార్ లు పాల్గొన్నారు.



పట్టాలు పొందిన విద్యార్థులు



## కాశ్మీర్ పాల్గాం ఘటన నిరసనగా క్యాండిల్ ర్యాలీ

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం) గత రెండు రోజుల క్రితం జరిగిన కాశ్మీర్ పాల్గాం దాడికి నిరసనగా శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీ స్థానిక నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు, వివిధ కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వచ్చి అమరులైన భారతీయ పౌరుల కోసం నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్.వర్రీ లలిత్, నాయకులు గొడుగు సంజీవ, పం బల రాజు,ముడుమాల శ్రీకాంత్, ఏర్పుల కుమార్, ఉమామహేశ్వరి,వచ్చా అనిత తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ బిఆర్ఎస్ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలి
**రాజేంద్రనగర్ బి ఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) బి ఆర్ ఎస్ ఆదివారం తల పెట్టిన వరంగల్ సభకు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇన్చార్జ్ పి కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో ని హైదర్‌గూడలో బిఆర్ఎస్ పార్టీ జండా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, శెట్టి గారి నరేందర్ , వనం శ్రీరామ్ రెడ్డి , జాలిగం చిత్తారి, బంగి శ్రీను, గుమ్మకొండ హనుమంతరెడ్డి ,రవీందర్ గౌడ్ ,రాము యాదవ్, లక్ష్మణ్, నరేందర్ రెడ్డి ,ముఖేష్, అజయ్ కుమార్, రెబ్బా సాధనద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ కు మెమోంటో బహుకరిస్తున్న డాక్టర్ అల్దాస్ జానయ్య

## వ్యవసాయ వర్శిటీని సందర్శించిన ఐసీఏఆర్ నూతన డీజీ డాక్టర్ ఎం ఎల్ జాట్

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని శనివారం ఐసీఏఆర్ నూతన డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ సందర్శిం చారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆయనను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వ్యవసాయ వర్శిటీ లో ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలను ఐసీఏఆర్ డీజీ కి వివరించారు. విశ్వవిద్యాయంలో 72 శాతం బాలికలు వ్యవసాయ విద్యనభ్యసిస్తున్నారని, వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు, నూతన వసతి గృహాల నిర్మాణాలకు నిధులను కేటాయించాలని కోరారు. రాష్ట్ర విభజన తర్వాత అఖిల భారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ కు వెళ్లాయని, తెలంగాణ కు కొత్త ప్రాజెక్టులు మ జూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, తో పాటు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పి. విజయ లక్ష్మీ

## కార్మిక సమస్యలపై నిరంతర పోరాటం

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం): కార్మికులందరికి కనీస వేతనంగా రూ. 26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలంటు, కార్మిక లోకానికి న్యాయం చేయాలంటు మే 20వ తేదీన కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.విజయలక్ష్మీ కోరారు. శనివారం కాటేదాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్మిక సంఘాల సమావేశంలో సీఐటీయు, ఏఐటీయుసీ, బీఆర్టీయు నాయకులు పాల్గొన్నారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా సాదించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముం దుకు తీసుకువచ్చిందన్నారు. వాటిని రద్దు చేసి పాత పద్ధతిలోనే కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు జె.రుద్రకుమార్, రామస్వామీ. పానుగంటి పర్వతాలు, వి.జైపాల్ రెడ్డి, చందు యాదవ్, టి.ఆనంద్, ఎం.చం ద్రమోహన్, డి.జగదీశ్, రామ్మోహన్, జి.కవిత, చెన్నయ్య, నీరటి మల్లేశ్, బచ్చల కూర స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం)పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా, మెరుగైన మౌలిక వసతులు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అంగన్వాడీ టీచర్‌లకు ఆదేశించారు. శనివారం గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు,తల్లులు,బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించి, మొబైల్ యాప్‌ను చెక్ చేశారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు, బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు.పిల్లలను ఆంగ్లం అక్షరమాల,తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు.పిల్లలు బాగా చెప్పారు, వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు. పోషన్ ట్రాకర్,ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం,మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, అస్పిరేషన్ బ్లాక్ ఫెల్లో అఫ్జల్ అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ,తదితరులు పాల్గొన్నారు.



ఏపీ జితేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కొత్తకోట, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు , మాజీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ ఏపీ జితేందర్ రెడ్డి కి జన్మదినం సందర్భంగా కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయిని బాగన్న గౌడ్, డీకే ఆంజనేయులు, మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## రోడ్డు పైన చెత్త వేస్తే జరిమాన పడుద్ది

బుద్వేల్, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం): దుకాణాల వారు, ప్రజలు రోడ్లపైన చెత్త వేసే రూ. 1000 నుంచి రూ. 5వేల వరకు జరిమాన విదించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి దుకాణదారుడు రెండు డస్ట్బిన్లను ఏర్పాటు చేసుకుని అందులో నల్లటి కవర్ పెట్టి చెత్త వేసే విదంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. నివాసాల సముదాయలలో కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా స్వచ్ఛ ఆటోలకు ఇచ్చేవిదంగా అహగాహన కల్పించాలన్నారు. రోడ్లపైన చెత్త వేసిన వారిని గుర్తిం చి ఫైన్ విదించాలన్నారు. దుకాణాల ముదు కూడా చెత్త కనిపిస్తే జరిమాన విధించాలన్నారు. అందుకోసం ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# కేసీఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి

మొదటి పేజీ తరువాయి...

మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైనా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడిగడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టుకుపోయేది.



ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్య

వరంగల్, ఏప్రిల్26 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు-పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్ల÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్షయంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.



# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

మొదటి పేజీ తరువాయి...

విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమిక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో



ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



జగన్మోహన్ రెడ్డిని సన్మానించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

## ప్రజా భద్రత కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### సి పి సుధీర్ బాబు

### పెండ్యాల మాజీ ఉప సర్పంచ్ జైతారం జగన్మోహన్ రెడ్డిని సన్మానించిన కమీషనర్ సుధీర్ బాబు

మహేశ్వరం, ఏప్రిల్ 26(ప్రభాత ఉదయం) ప్రజా భద్రత కల్పించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సి పి సుధీర్ బాబు ప్రజలకు సూచించారు. ప్రజా భద్రతలో భాగంగా నేరాల నివారణ కోసం పోలీస్ శాఖ ఇచ్చిన పిలుపుమేరకు పౌరులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సందర్భంగా పౌరులకు పోలీసు సన్మానం చేశారు. సీసీ కెమెరాలు విరాళంగా ఇవ్వడంతో పాటు శాంతిభద్రతల రక్షణలో పోలీస్ యంత్రాంగాన్ని సహకరిస్తున్న పౌరులను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సన్మానించారు. శనివారం రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం పెండ్యాల మాజీ ఉప సర్పంచ్ , రాజేంద్రనగర్ హైదర్ గూడ నివాసి జైతారం జగన్మోహన్ రెడ్డి ని కమీషనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిసిపి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు 25 అంబాసిడర్ కార్లతో ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఏప్రిల్26 (ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండి వరంగల్ ఎల్కతుర్తికి 25 అంబాసిడర్ కార్లు బయల్దేరాయి. ఈ అంబాసిడర్ కార్ల శ్రేణిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా, వినూత్నంగా 25 అంబాసిడర్ కార్లను గులాబీ రంగుతో ఆకర్షణీయంగా ఏర్పాటు- చేసిన శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్‌ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు అయినటు-వంటి అంబాసిడర్ కారును గులాబీమయం చేసి.. 25 కార్లతో ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరిన రవి యాదవ్‌కు కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద రవి యాదవ్ చూపిస్తున్న ప్రేమ, ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నానని కవిత పేర్కొన్నారు.

# పద్మారంలో అంగరంగా వైభవంగా ఈదమ్మ జాతర ఉత్సవాలు

### అమ్మవారి ఆలయం చుట్టూ మహిళా భక్తురాళ్లు భోనాలతో ప్రదర్శన, ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో భారీ ఎత్తున ఊరేగింపు ప్రదర్శన

### భక్తి శ్రద్ధలతో ఈదమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న భక్తులు, పలు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు

### ఈదమ్మ జాతర సంధర్భంగా గ్రామంలో నెలకొన్న పండుగ సందడి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం) భక్తి శ్రద్దలతో అమ్మవారికి భక్తుల ప్రత్యేక పూజలు... భోనాల ప్రదర్శన...ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు ఇతరవాహనాల ఊరేగింపుతో పద్మారం గ్రామంలో ఈదమ్మ తల్లి దేవత జాతర మహెూత్సవాలను శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ జాతర మహెూత్సవలో పద్మారం,ఎల్కగూడెం, లక్ష్మీ దేవి గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అమ్మవారి ఆలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున భక్తులతో చూడముచ్చటైనా పండుగ వాతావరణం నెలకొంది. ఈదమ్మ సిడే జాతర ఇక్కడి ప్రత్యేకత నిలుస్తుంది. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ఎత్తున ప్రదర్శనగా ఈదమ్మ తల్లి గుడి చుట్టు ఉరేగింపు చేపట్టారు.గ్రామంలోని నాయకులు,ప్రజలు కొబ్బరి కాయలు కొట్టి ఈదమ్మ తల్లి దేవతకు మొక్కులు చెల్లించారు. పాడి పంటలు, గ్రామ ప్రజలను ఎల్లవేళల నిండైన హృదయంతో కటాక్షించి,ఆశీర్వదించాలని ఈదమ్మ తల్లి దేవతను భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కగూడెం, లక్ష్మి దేవిపల్లి, పద్మారం గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిదులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు,ప్రజలు,బందువులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608